# గురి తప్పిన నేరం

## – వి. పి. బి. నాయర్

నలభై రెండు సంవత్సరాల వయసుగల ప్రేంకుమార్ రెడ్డి ఒక కెమికల్ ఇంజనీర్. విశాఖపట్టణం, హైదరాబాద్ నగరాలలో కొన్ని కెమికల్ ఇండస్ట్రీలలో పనిచేసి విశేషానుభవం గడించిన అతను ఒక సాధారణ కుటుంబానికి చెందిన వ్యక్తి. చాలాకాలం నుండీ స్వంతంగా ఒక పరిశ్రమను స్థాపించాలన్న కోరిక ఉండేది అతనికి.

కానీ ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోవటం వల్ల పరిశ్రమను నెలకొల్పే శక్తిగాని, ధైర్యంగాని అతనికి లేకపోయింది. అతని తండ్రి హైదరాబాద్‌లో ఒక ప్రైవేట్ స్కూలు టీచర్. ఆ టీచర్‌కు ఆయన సతీమణికి తమ కొడుకు, కూతురుకు చక్కని విద్యాభ్యాసం చేయించి వాళ్ళను పెద్దవాళ్ళను చేయాలన్న కోరిక మాత్రమే ఉండేది. కొడుకు ప్రేం కుమార్ రెడ్డి. ఇంజనీరింగ్ ప్రథమశ్రేణిలో పాసైనప్పుడు ఆ తల్లిదండ్రులకు పట్టరాని ఆనందం కల్గింది.

కానీ ఇంజనీరింగ్ కోర్సు చదివిన వాళ్ళ వాస్తవ స్థితిగతులు వాళ్ళకు తర్వాత తెలిసొచ్చింది.

ఫస్ట్‌క్లాస్‌లో పాసైన వాళ్ళక్కూడా పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌లో ప్రవేశం దొరకటం కష్టం. పోనీ ఒక మోస్తరు జీతంతో ఉద్యోగమేదైనా వస్తుందా? అదీ రాదని చాలా కొద్దిమందికే తెలుసు.

ఈ సత్యం తెల్సి ఉంటే లక్షలు ఖర్చుపెట్టి ప్రక్క రాష్ట్రమైన కర్ణాటక నుండి ఎవరైనా ఇంజనీరింగ్ డిగ్రీని కొనుక్కుంటారా? కానీ ఇంటర్మీడియెట్ పాసైన అనంతరం విద్యార్థీ విద్యార్థినులు ఏం చేయాలి? తల్లిదండ్రులకు మాత్రం తమ పిల్లలకు మంచి విద్యాభ్యాసం ఇప్పించాలని భావన రావటం సహజమే. కొన్ని కులాల విద్యార్థులు ఎం.బి.బి.యస్ లేదా ఇంజనీరింగ్ పట్టాను పొందిన తర్వాత వారి విలువ...ఎలాంటి విలువ.....పెళ్ళిళ్ళ మార్కెట్‌లో విలువ తారాస్థాయికి చేరుతుందన్న సంగతి తెలిసినదే గదా!

ఇలాంటి అబ్బాయిలకు కుటుంబాల ఆర్థిక స్థితిగతులు బాగా ఉండి, ఎటువంటి బాదర బందీలు లేనట్లైతే వారికి భారీమొత్తంలో కట్నకానుకల వాగ్దానాలు ఒక క్యూలో వచ్చి నిలబడవచ్చు. ఈ కులాల విద్యార్థులు మూడో సంవత్సరం లేదా నాలుగో సంవత్సరం చదువుతున్నప్పుడే కాంపస్ ఇంటర్వ్యూ లేక కాంపస్ సెలక్షన్ జరగటమనేది గూడా అసాధారణ మేమీ కాదు.

కానీ పాపం ఈ కులాలకే చెందిన విద్యార్థినులకు, లక్షలు ధారబోసి డిగ్రీలు చేతబట్టుకొన్నా వివాహం విషయం వచ్చేటప్పటికి మాత్రం చెల్లించాల్సిన కట్నాలకు ఏ కొద్ది రిబేటైనా లభించదు. వీళ్ళు ఎంత పెద్ద చదువులు చదివినా వరుని విద్యార్జన, ఉద్యోగము, కుటుంబ స్తోమతలకు తగ్గ మూల్యం చెల్లించక తప్పదు.

ఒక డాక్టరో, ఇంజనీరో అయిన అమ్మాయికి, ఇటువంటి వరుడు కావాలన్నా కట్న కానుకలు సమర్పించక తప్పదు. ఒక లేడీ డాక్టర్ ఒక కాంపౌండర్‌ను పెళ్ళాడినా డబ్బు లభించేది ఆ కాంపౌండర్‌కే. ఒకవేళ కొన్ని కులాల్లో కట్న సాంప్రదాయం తప్పనిసరిగా పాటించ వలసి వచ్చినా కనీస న్యాయ సూత్రాలను అనుసరించవద్దా?

ఈ పెళ్ళి మార్కెట్‌లో జరిగే ఒన్‌వే ట్రాఫిక్‌ను ఎవరు, ఎప్పుడు, ఎలా మార్పు చేస్తారు? ఒక అమ్మాయికి ఒక మంచి వరుడు కట్నం లేకుండా లభించాలంటే ప్రేమలో పడటమనే అడ్డదారి ఒక్కటేనా శరణ్యం? ఈదారి కూడా ప్రమాదభరితమైందే. పండిందో లేదో అని పనసకాయకు రంధ్రం పెట్టి చూసినట్లుగా, మంచివాడో కాదో అని తెల్సుకోవటానికి ప్రేమికుడి గుండెల్లోకి తూట్లు పెట్టి చూడటం సాధ్యం కాదు కదా!

> వసుంధరకు
> ఈ పెళ్ళి చూపుల తతంగాల
> పట్ల చెప్పరానంత చిరాకు వేసింది.
> ఈ మగవాళ్ళు ఎంత [illegible]
> నన్ను చూసిన తర్వాత
> తిరస్కరించే ధైర్యం ఎక్కణ్ణుంచి
> వచ్చింది వీళ్ళకు?

మన కథానాయకుడి కష్ట జాతకంలో కాంపస్ ఇంటర్వ్యూకాని, సెలక్షన్ రాసి పెట్టిలేదు. అతనికి మూడు మైనస్ పాయింట్స్ ఉన్నాయి. ఒకటి అతని తండ్రి ఒక సాధారణ ఉపాధ్యాయుడు. రెండు అతని కుటుంబానికి పెద్దగా ఆస్తిపాస్తులు లేవు. మూడు పదవ తరగతి చదువుతున్న చెల్లెలు అతనికి ఉండటం.

తొలిసారిగా అతనికి లభించిన ఉద్యోగం విశాఖపట్నంలోని ఒక కంపెనీలో. అతనిని ఇంజనీరింగ్ చేయించటానికి చేసిన అప్పులు తీర్చటం కూడా తండ్రికి ఎంతో కష్టంగా ఉండేది. ఈ ఉద్యోగమే హైదరాబాద్‌లో అతనికి వచ్చి ఉంటే ఇంటికోసం, తిండికోసం విశాఖలో పెట్టే ఖర్చు మిగిలి ఉండేది. చివరకు హైదరాబాద్‌లోనే ఉద్యోగం లభించిందతనికి. ఇందుకు తోడ్పడింది విశాఖపట్నంలో పనిచేసిన ఆ రెండు సంవత్సరాల అనుభవం తప్ప మరేం కాదు. మరో అయిదు సంవత్సరాలు శ్రద్ధగా పనిచేసిన ఫలితంగా అతను మంచి జీతం వచ్చే ఉద్యోగానికి చేరుకోగలిగాడు. దీనితోపాటు అతని తండ్రికి హెడ్‌మాస్టర్‌గా ప్రమోషన్ లభించటం వల్ల అప్పుల బరువు కొంచెం తేలికై ఆ ఇంట్లో మళ్ళీ నవ్వులు విన్పించసాగాయి. అయినా ఎం.ఏ పాసై ఇంట్లోనే ఉన్న కూతురు వివాహం ఎట్లా జరిపించాలోనన్న బెంగ ఆ తల్లితండ్రుల్ని పట్టి పీడించింది.

ఆ సమయంలోనే ప్రేం కుమార్‌కు వివాహ సంబంధాలు ఎన్నో వచ్చినా, ఈడేరిన వయసులో ఉన్న వివాహం కాని చెల్లెలు ఉనికి చైనాగోడలా ఆటంకంగా పరిణమించింది. చివరకు బాగా ఆర్థిక పుష్టిగల అంతకన్నా మించిన శరీర పుష్టిగల వసుంధరా రెడ్డి , ప్రేం కుమార్ ఆత్మవిశ్వాసాన్ని కంపింపజేస్తూ అతని జీవితంలోకి ప్రవేశించింది.

వసుంధర ప్రేంకుమార్‌ను చేపట్టటానికి కొన్ని కారణాలున్నాయి. ఆమె తండ్రి పెద్ద భూస్వామి అయినా, అతనికి సంతానం ఇద్దరే అయినా వసుంధర వివాహం పెద్ద సమస్యగానే ఉండేది. ఆమె అక్కకు పెండ్లి జరగక పోవటమే ఇందుకు ప్రధాన కారణం. ఆ అక్క పెండ్లి జరగకపోవటానికి రెండు కారణాలున్నాయి. ఒకటి బుద్ధి మాంద్యమైతే, రెండోది అయిదవ క్లాసుతోనే ముగించిన చదువు.

కానీ అక్క బుద్ధిమాంద్యం చెల్లాయి పెండ్లికి అవరోధం అవుతుందన్న విషయం అందరికీ తెల్సిందే కదా! వసుంధర పద్దెనిమిదో ఏట ఆరంభమైన వరునివేట ఆమెకు ఇరవై మూడు సంవత్సరాల వయసు వచ్చేవరకూ నిరాశాజనకంగా కొనసాగుతూనే

వచ్చింది. ఆ పంచవర్ష ప్రణాళికలో కనీసం ఎనిమిది పది పెళ్ళి చూపులు ఆమె ఎదుర్కొని ఉంటుంది. చూట్టానికి ఆమె అంత కురూపి ఏం కాదు? ఛాయకొంత తక్కువ. లావు కొంచెం ఎక్కువ. సాధారణంగా పెళ్ళిచూపులు జరిగిం తర్వాత అబ్బాయి తరుపువాళ్ళ ఆలోచన ఈ విధంగా ఉంటుంది.'' అమ్మాయి ఇప్పుడే ఇంత లావుగా ఉంటే, రెండు పురుళ్ళ తర్వాత ఇంకెంత ఒళ్ళు చేస్తుందో.''




వసుంధరకు ఈ పెళ్ళి చూపుల తతంగాల పట్ల చెప్పరానంత చిరాకు వేసింది. ఈ మగవాళ్ళు ఎంత క్రూరులో! నన్ను చూసిం తర్వాత తిరస్కరించే ధైర్యం ఎక్కణ్ణుంచి వచ్చింది వీళ్ళకు? కానీ దురదృష్టం; ఒక్క మగవాడైనా నాకు నువ్వు నచ్చలేదు పో, అని చెప్పే అవకాశం నాకు రాలేదే? ఆమె ఒక పురుష ద్వేషిగా మారుతూ ఉంది. తన అక్కను కూడా శత్రువుగా చూడసాగింది. ఆ ఇంటికే పెద్ద భారంగా మిగిలిపోయిన తన అక్క చనిపోయినా ఎంతో బాగుండేదని ఆమె తలపోయసాగింది. తన వివాహం జరగక పోవటానికి తండ్రి అసమర్థత కూడా ఒక కారణంగా ఆమె భావించింది.

ఈ పరిస్థితుల్లో ప్రేం కుమార్ రెడ్డి పెళ్ళి సంబంధం రావటం, పెళ్ళి చూపుల తంతు ముగియటం, భారీ కట్న కానుకలతో దేవతలే నిర్ణయించినట్లుగా ఈ వివాహం శుభప్రదంగా జరిగిపోవటంతో ఈ కథలోని ఒక అధ్యాయం ముగిసింది.

అశోకనగర్‌లోని ఆ చిన్న గృహంలోకి కుడిపాదం మోపి ప్రవేశించిన నాటి నుండి శ్వాశ పీల్చుకోవటం కూడా వసుంధరకు ఇబ్బందికరంగా ఉంది. అత్తగారిని గానీ, ఆడబడుచును గానీ చూసినప్పుడు ఈ ఇబ్బంది మరీ అధికం అయ్యేది. ఇహ వాళ్ళ మాటలు వింటే ఈ ఇబ్బందికి తోడుగా వసుంధరకు తలతిరగటం కూడా మొదలయ్యేది.

ఈ రుగ్మతలకు నివారణోపాయంగా ఆమె తండ్రి హబ్సిగూడాలో ఒక మంచి ఇల్లు అద్దెకు తీసుకుని ఆ యువ దంపతుల నందులో దింపడం జరిగింది. అన్ని సౌకర్యాలు వున్న ఇల్లు అది. టెలిఫోన్ కూడా వుంది. ఆ యింట్లోకి ప్రవేశించేక వసుంధరకు కాస్త ప్రాణం కుదుటపడింది. భర్త ఇంట్లో-కాదు ఆయన తల్లిదండ్రుల ఇంట్లో టెలిఫోన్ కూడా లేకపోవటంతో, అక్కడ గడిపిన ఒక వారమంతా కారాగారంలో ఉన్నట్లు అన్పించింది వసుంధరకు.

ఏది ఏమైనా ఆ కష్టకాలం గడిచిపోయినందుకు



ఆమెకు ఆనందంగా ఉంది. మూడు పడగ్గదులున్న హబ్సీగూడా ఇంటిని చూసిన ప్రేం కుమార్ కొంత తలపటాయిస్తూనే ఒక వారం వైవాహికానుభవం ప్రసాదించిన వధువు ముందు ఒక ప్రతిపాదన చేయటం జరిగింది.

''మన ఇల్లు ఇంత పెద్దగా ఉంది గదా! మా వాళ్ళని గూడా అశోక్‌నగర్ నుండి ఈ ఇంటికే తీసికొస్తే బాగుంటుంది కదా! ఇట్లా చేస్తే ఆ ఇంటికి పెట్టే అద్దె మనకు మిగులుతుంది. అంతే కాకుండా నేను బయటకు వెళ్ళేటప్పుడు వాళ్ళు నీకు తోడుగా కూడా ఉంటారు. ఏమంటావ్?'' ఎక్కువ ఆలోచించే అవసరం లేకుండానే ఠక్కున సమాధానమిచ్చింది వసుంధర.

''వాళ్ళతోనే కల్సి ఉండాలనుకొంటే మా నాన్న ప్రత్యేకంగా నాకీ ఇల్లు చూసి పెట్టటమెందుకు? నా కెవరితోడూ అవసరం లేదు. నాకు సహకరించటానికి ఒక పనిమనిషి ఉంది. మీ వాళ్ళకు మీరెంత డబ్బు ధారబోసినా నాకేం అభ్యంతరం లేదు. డబ్బుతో జీవితాన్ని అనుభవించటం కూడా తెల్సుకోవాలి. వివాహం తర్వాత ఇంట్లో భార్యాభర్తలు మాత్రమే ఉన్నప్పుడు సుఖశాంతులు లభిస్తాయి. డబ్బు విషయంలో మీకెలాంటి ఇబ్బంది రాకుండా నేను చూసుకొంటాను. ఇతరుల ఇష్టానుసారం జీవించటం నా వల్లకాదు. ఎప్పుడు కావాలనుకొంటే అప్పుడు ఈ ఇంటికి మీవాళ్ళు వచ్చిపోవచ్చు. మీరూ ఆ ఇంటికి పోయి రావచ్చు. ఈ విషయంలో నాకెటువంటి పట్టింపులు లేవు. ఈఇంట్లోకి నా తల్లిదండ్రులైనా వచ్చి ఉండటం నా కిష్టం ఉండదు''

వసుంధర మాటలు చేష్టలతో మొదటిరాత్రి నుండే ప్రేం కుమార్ రెడ్డిలో ఒక రకమైన ఆత్మన్యూనతా భావం కలుగసాగింది. అయినా తన వాళ్ళకు ఇకముందు దారిద్ర్య బాధ ఉండదనీ, అంతేగాక తన చిరకాల వాంఛితమైన స్వంత పరిశ్రమకు రూపం దిద్దుకోవచ్చనీ భావించి భార్యా విధేయుడిగానే ఉండిపోదల్చుకొన్నాడతడు.

కొన్ని మాసాల అనంతరం జీడిమెట్ల అనే పెద్ద పారిశ్రామికవాడలో ప్రేం కుమార్ రెడ్డి ఒక కెమికల్ ఫ్యాక్టరీని స్థాపించటం జరిగింది. ఈ లోపు అతని చెల్లాయి రాధికారెడ్డి వివాహం గూడా సలక్షణంగా జరిగిపోయింది. ఒక ప్రైవేటు స్కూల్లో ఉపాధ్యాయవృత్తిలో ఉన్న ఆమెను చేపట్టిన వరుడు ఒక కాలేజీ లెక్చరర్.

వసుంధరా కెమికల్ ఇండస్ట్రీస్ స్థాపించిన ఒక సంవత్సరం లోపల వసుంధరకు ఒక పిల్లవాడు జన్మించాడు.

కాలం మరికొంత ముందుకు పోయింది.

మరొక పిల్లవాడికి గూడా వసుంధర జన్మనిచ్చింది. వసుంధరకే మళ్ళీ మళ్ళీ పిల్లలు పుట్టారని చెప్తున్నందుకు తండ్రి విషయంలో ఎవరికీ శంకలు రావాల్సిన అవసరం లేదు. తండ్రిగా ఆ పిల్లల పట్ల ప్రేంకుమార్ రెడ్డికీ వల్లమాలిన ప్రేమాభిమానాలుండేవి. కానీ ఆ ఇంట్లో తనకున్న స్థానం గూర్చే అతని బాధ. గృహ యజమానిగా వ్యవహరించే సామర్థ్యం తనకు లేదన్న విషయం అతనికి తెలుసు. ఇంటి అసలు యజమానురాలైన వసుంధర తనను ఏ వానపాములాగానో జమకట్టి చూడటం లేదు గానీ, తన అవసరాల పట్ల ఎటువంటి భక్తిశ్రద్ధలనూ ఆమె చూపెట్టటం లేదన్న బాధ అతనికుంది.

స్వంత పరిశ్రమను స్థాపించాలని ఎన్నో పగటి కలలు కన్న ప్రేం కుమార్ రెడ్డికి దానిని మొదలు పెట్టిం తర్వాతనే అందులోని సాధక బాధకాలు తెలిసి రావటం మొదలైంది. కొన్ని రాత్రులు అతనికి నిద్రే పట్టేది కాదు. మన డబ్బు పెట్టి పరిశ్రమను స్థాపించినా అందులో భుక్తికోసం చేరిన ఏ పనివాడైనా మననే బెదిరించటం ప్రారంభిస్తాడు...కృతజ్ఞత లేని మనుషులు---కమర్షియల్ టాక్స్ వాళ్ళు, ఇన్‌కంటాక్స్‌వాళ్ళు, బాయిలర్ ఇన్స్‌పెక్టర్లు, సెంట్రల్ ఎక్సైజ్ వాళ్ళు, కార్పొరేషన్ వాళ్ళు, పర్యావరణాన్ని కాలుష్యం చేసేవాళ్ళు, ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్ళు, తూనికలు కొలతలవాళ్ళు, పోలీసువాళ్ళు, యూనియన్ వాళ్ళు ఇత్యాది పలు రకాల, భిన్న రంగుల రాక్షసులు తన రక్తాన్ని జుర్రుకోటానికి నిరంతరం తన ఫ్యాక్టరీ చుట్టూ పరిభ్రమించటం చూసిన అతనికి మనశ్శాంతే కరువైపోయింది.

ముప్పై అయిదు సంవత్సరాలకే జుట్టు నెరవటం ప్రారంభమైన ప్రేం కుమార్‌రెడ్డి తల నలభై సంవత్సరాలు దాటేటప్పటికి ముగ్గు బుట్టలా మారిపోయి ఉంటుంది. అయితే క్రమం తప్పకుండా గాద్రేజ్ రంగు పూయటం వల్ల వెంట్రుకలు అసలు రంగు బయట ప్రపంచానికి తెలియకుండా పోయింది. ఈ వర్ణలేపన క్రియ అతని కిష్టమైంది కాదు. కానీ భార్యాభయం వల్ల ఈ అనవసర కర్మకాండకు వారాని కొకసారి అర్ధగంట వ్యర్థం చేయటం అతనికి బాధగానూ, రోషం గానూ ఉండేది.

గత రెండు మూడు రోజుల్నుండీ ప్రేం కుమార్‌రెడ్డి ఒక పిచ్చివాడుగా మారిపోయాడు. భార్య పెడసరితనం, మరీ దుర్భరంగా పరిణమించటం వల్ల నెలకు రెండు మూడుసార్లు వాళ్ళ మధ్య కీచులాటలు సంభవించేవి. ఈ తగువులాటల ఫలితంగా అప్పుడప్పుడు తన ఇంట్లోనే అతను ఏకాంతంగా ఉండిపోయేవాడు. ఆ ఏకాంతవాసానికి తోడు

## సంజయ్ జపం



ఏమైందో ఏమో పూజాబాత్రా హఠాత్తుగా సంజయ్‌దత్ నామస్మరణ మొదలెట్టేసింది. వాళ్ళిద్దరూ కలిసి నటిస్తున్న ఓ సినిమాలోని కొన్ని యాక్షన్ సీన్స్‌లో సంజయ్‌దత్ ఆమెను బాగా ఆకర్షించాడట. ఆ విషయమే చెబుతూ ఆమె ''ఆయనది ఎంత మంచి ఫిజిక్ అండీ బాబూ! అసలు ఆయన ఏ హాలీవుడ్ యాక్టర్‌కీ తీసిపోడు. స్టార్ వాల్యూ వున్న ఒకే ఒక భారతీయ నటుడు సంజయ్‌దత్'' అంటూ తన్మయత్వంతో చెప్పుకొచ్చింది. బహుశా అర్మాన్‌కోహ్లీ చేతిలో నుంచి తనను రక్షించే ధైర్యం, బలం సంజయ్‌దత్‌కి మాత్రమే వున్నాయని గ్రహించి ఆమె ఇలా అతడిని ఉబ్బేస్తుందని అర్థమైపోతూనే వుంది. మరి సంజయ్ పూజా పొగడ్తలకు లొంగిపోతాడా? కాలమే జవాబు చెప్పాలి!

-జె.వి.బాబు

కొన్ని రోజులు ఉపవాసం గూడా అతడు చేయవలసి వచ్చేది. పిల్లలిద్దరూ పూర్తిగా తల్లి అదుపాజ్ఞల్లో ఉండేవారు. మామూలుగా పిల్లలు తండ్రి పట్ల చూపెట్టవలసిన ప్రేమాభిమానాలు ప్రేంకుమార్ రెడ్డికి వాళ్ళ నుండి లభించేవి కావు. పెద్దవాడి వయసు ఇప్పుడు పది సంవత్సరాలు. చూపుల్లో, నడతలో పూర్తిగా అతనికి తల్లిపోలికే వచ్చింది. రెండోవాడికి ఏడు సంవత్సరాలు. తల్లి కంట పడకుండా తండ్రి వద్దకు వచ్చి ముద్దులందిస్తాడు. తన పిల్లల్ని తననుండే వసుంధర ఎందుకు దూరం చేస్తున్నదో ప్రేం కుమార్‌కు అవగాహన మయ్యేది కాదు.

ఆ విధంగా ఇంట్లోనూ, ఫ్యాక్టరీలోనూ ఎన్నో సమస్యలతో, సంశయాలతో మనశ్శాంతిని కోల్పోయి ఉన్న సమయంలో ఒక రోజు...

అతను ఫ్యాక్టరీకి పోవటానికి చాలా ఆలస్యమైంది-కారణం వసుంధరతో జరిగిన ఘర్షణే. ఆమెను చంపేయాలన్నంత కోపం వచ్చింది ఆరోజతనికి.

తన ఫియట్ కార్లో తార్నాకా జంక్షన్‌కు వచ్చాడు. ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర వరుసగా వాహనాలు ఆగి ఉన్నాయి. ఎర్రలైటు ఆరి పచ్చలైటు వెలిగినప్పుడు ఏదో విధంగా అవతల పడటానికి అతను ప్రయత్నం చేస్తుండగా-

ఎక్కణ్ణుండో ఒక పల్లెటూరి వృద్ధుడు అకస్మాత్తుగా అతని కారుముందుకు వచ్చి కంగారులో అటూ ఇటూ అడుగు వేయసాగాడు. ప్రేంకుమార్ మరి ముందుకు పోకుండా తిరిగి ఎర్రలైట్ వెలిగిన తర్వాతనే ఆ వృద్ధుడి కూచిపూడి నృత్యాభినయం ఆగిపోయింది. మళ్ళీ ఎంతసేపు ఆగి ఉండాలో? ఈ ముసలోడు ఒక శనిలాగా ఎందుకు దాపురించాలి? కోపంతో జేవురించిన ప్రేంకుమార్ ముఖం ట్రాఫిక్ లైట్‌తో పోటీబడింది. కారుదిగి, వెర్రివాడిలా నవ్వుతూ నిలబడి ఉన్న ఆ వృద్ధుడి గూబ గుయ్‌మనిపించాడు ప్రేం కుమార్. ఈ దెబ్బతో నిలబడి ఉన్నచోటనే గిరికీలు కొట్టి క్రిందబడిపోయాడా వృద్ధుడు. రెండు నిమిషాలపాటు గిల గిల తన్నుకొంటూ ఆ వృద్ధుని శరీరం నిశ్చలమైంది.

ఒక కాకి పడిపోతే ఇతర కాకులన్నీ వచ్చి ఎట్లా కాకా అంటూ రొద చేస్తాయో అదే విధంగా మరుక్షణమే అక్కడ గుంపుగా జేరిన జనం చేసిన కలకలం శిలగా నిలబడి ఉన్న ప్రేం కుమార్‌ను బధిరునిగా మార్చగా, కర్తవ్యమేమిటో తోచనీయని మూఢత అతణ్ణి అంధునిగా గూడా చేసింది. ఆ వృద్ధునితో ఎటువంటి సంబంధం లేకపోయినా కొంతమంది బీద స్త్రీలు పెద్దగా ఏడవటం మొదలుపెట్టారు. మరికొందరు ప్రేం కుమార్ రెడ్డిని శాపనార్థాలు పెడుతున్నారు. సమీపంలో ఉన్న ఒక పోలీస్ కానిస్టేబుల్ వచ్చి అక్కడ జేరిన గుంపును అదుపులోపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు.

అయిదు నిముషాలలో ఒక పోలీస్ జీప్ అక్కడకు రావటం జరిగింది. మరింకా ఆలస్యం చేయకుండా కర్తవ్యదక్షులైన ఆ పోలీసులు ఆ మృతదేహాన్ని హాస్పిటల్‌కు పంపించి ప్రేం కుమార్ రెడ్డిని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తీసుకుపోయారు. ప్రేంకుమార్‌ను స్టేషన్‌కు తీసికెళ్ళిన సమయంలో ఏ.సి.పి. అక్కడే ఉన్నాడు. ఏ.సి.పి.కి ప్రేం కుమార్ రెడ్డితో ప్రత్యక్షంగా పరిచయం లేకపోయినా అతని గూర్చి విని ఉన్నాడు. స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌కు బాగా పరిచయమున్న వ్యక్తిగనుక జరిగిన సంగతినంతా వివరంగా చెప్పమని ప్రేం కుమార్ రెడ్డిని సానుభూతితో అడగటం జరిగింది.

వికలమైన తన మానసిక స్థితి గూర్చి వేదనతో వివరిస్తున్నప్పుడు దుఃఖంతో ప్రేం కుమార్ గొంతు పూడుకుపోయింది. ఏ.సి.పి. ఓదారుస్తుండగా జరిగిందంతా యథాతథంగా వివరించాడు ప్రేం కుమార్.

సహృదయుడైన ఏ.సి.పి. ఇన్‌స్పెక్టర్‌ను ప్రక్కకు తీసికెళ్ళి ఏదో చర్చించి తిరిగి వచ్చి ప్రేంకుమార్‌తో...''జరిగిన విషయమంతా మేం రికార్డ్ చేస్తే మీమీద హత్యానేరం మోపవలసి వస్తుంది. కాబట్టి మీ కారే అతణ్ణి ఢీ కొట్టినట్లుగా వ్రాసి ఇవ్వండి. స్వయంగా మీరే ఫిర్యాదు వ్రాసి ఇస్తే కోర్టుకూడా సానుభూతితో పరిశీలిస్తుంది. ఈ త్రీనాట్‌ఫోర్(ఎ) కేసులో మీకు జైలు శిక్ష పడకుండా మేం ప్రయత్నం చేస్తాం. కానీ ఇప్పుడే నిర్ధారణగా ఏమీ చెప్పలేం. ఉద్దేశ్యపూర్వకంగా ఈ హత్య మీరు చేయలేదని మాకు తెల్సు. అందుకే ఔటాఫ్‌ది వే మీకు సహాయం చేయాలని మేం చూస్తున్నాం. ఇందువల్ల మా టోపీలు గూడా ఎగిరిపోయే అవకాశముంది. మీ ప్రాణానికే ముప్పు ఏర్పడింది గనుక ఇంతటి సాహసం మేం చేస్తున్నాం. కారుకు థర్డ్ పార్టీ ఇన్స్యూరెన్స్ ఉంది కనుక మృతి చెందిన వృద్ధుని బంధువులకు పెద్దమొత్తంలోనే పరిహారం లభిస్తుంది. అతని బంధువులెవరో ఇహ మేం అన్వేషిస్తాం. వాళ్ళు వచ్చినప్పుడు ఏదో కొంత మీరు ఇవ్వవలసి వస్తుంది.'' అని ప్రశాంతంగా సలహా ఇచ్చాడు.

ఆలోచనా రహితంగా చేసిన తప్పునకు ప్రేం కుమార్ ఎంతో వ్యధ చెందాడు. జీవితంలో మరెన్నడూ ఇటువంటి అపరాధం చేయకూడదని అతను నిర్ణయించుకొన్నాడు.


జామీను మీద తక్షణమే వెళ్ళిపొమ్మని చెప్పినా కనీసం రెండు రోజులైనా స్టేషన్లో ఉండిపోతేనే తను చేసిన ఘోర తప్పిదానికి కొంతైనా పరిహారం లభించినట్లవుతుందని అర్థింపు స్వరంతో అన్నాడు ప్రేం కుమార్. ఆ అర్థింపును మన్నించిన పోలీసులు శనివారం, ఆదివారం అతణ్ణి స్టేషన్లోనే ఉంచి సోమవారం మధ్యాహ్నం న్యాయస్థానం ద్వారా అతన్ని బెయిల్ మీద విడుదల చేశారు.

ఈ లోపు విషయం తెల్సుకున్న వసుంధర, ఆమె తండ్రి పోలీస్ స్టేషన్‌కు రావటం జరిగింది. వాళ్ళని ఓదార్చే అవసరమేదీ ప్రేం కుమార్‌కు కలుగలేదుగానీ, విలపించే అతని తల్లి, తండ్రి, చెల్లాయిలను సముదాయించటం శారీరకంగా, మానసికంగా నీరసించిన అతనికి ఎంతో కష్టసాధ్యమైంది.

తర్వాత జరిగిన వ్యవహారమంతా ప్రేంకుమార్‌కు పెద్దగా నష్టం కల్గించేది కాదని మనం భావిద్దాం.

నిజానికి, వివాహానంతరం ప్రశాంతంగా గడపగలిగింది పోలీస్టేషన్‌లో ఉన్న ఆ వారాంతపు రెండు రోజులే నన్నది ప్రేంకుమార్‌కు తెల్సినంతగా మరెవ్వరికి తెల్సు?

★



**రహస్యమెందుకు?**

సన్నీ డియోల్ సొంతంగా రూపొందిస్తున్న 'లండన్' చిత్రం షూటింగ్ అమధ్య కొంత లండన్‌లో తీశారు. ఇప్పుడు ఇండియా వచ్చాక ముంబాయిలో చాలా రహస్యంగా షూటింగ్ చేస్తున్నాడు సన్నీ. ప్రెస్ వాళ్ళని గానీ ఇతరులెవర్నయినా గానీ సెట్లోకి రానివ్వకుండా షూటింగ్ చేయడం ఎందుకో ఎవరికీ అంతుబట్టడం లేదు. అంత గొప్పగా ఆ చిత్రం సబ్జెక్ట్ వుందా? అని ముక్కున వేలేసుకుంటున్నారు ఇది చూసిన వాళ్లంతా! సన్నీ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న 'లండన్' చిత్రంలో అతని తమ్ముడు బాబీ డియోల్ కూడా మరో హీరోగా నటిస్తున్నాడు. అన్నదమ్ములిద్దరూ కలిసి ఓ సూపర్ డూపర్ హిట్ సినిమా తీస్తున్నారా? మంచిదే!

-జె.ఎం.